మేడిగడ్డ బరాజ్‌లో కొనసాగుతున్న మరమ్మతులు

బరాజ్ వద్ద జరుగుతున్న మరమ్మతు పనులు

మహదేవపూర్,జూన్ 14: లక్ష్మి (మేడిగడ్డ) బరాజ్‌లో ఎన్‌డీఎస్‌ఏ సూచనల మేరకు చేపట్టిన మరమ్మతు పనులు జరుగుతున్నాయి. పనులను భారీ నీటిపారదల శాఖ ఈఈ తిరుపతిరావు శక్రవారం పర్యవేక్షించారు. ప్రస్తుతం బరాజ్ దిగువన డౌన్‌స్టీమ్‌లో సీసీ బ్లాక్‌ల రీఅరేంజ్‌మెంట్, కాపర్ షీట్స్ అమరిక పనులు నిర్వహిస్తున్నారు. సీఎస్ఎంఆర్ఎస్(సెంట్రల్ సాయిల్ మెటీరియల్ రీసెర్చ్ స్టేషన్) నిపుణుల ఆధ్వర్యంలో పలు రకాల పరిశోధనలు జరుగుతున్నాయి. బరాజ్‌లోని ఏడో బ్లాక్‌లో దెబ్బతిన్న పియర్‌ల వద్ద గ్రౌటింగ్ పనులు కొనసాగుతున్నాయి. మొత్తం 85 గేట్లకు 83 గేట్లు ఎత్తగా, ఏడో బ్లాక్‌లోని 20,21 నంబర్‌ల గేట్లను ఎన్‌డీఎస్ఏ ఆదేశాల మేరకు కట్ చేస్తున్నారు. 20వ గేటు కటింగ్ పనులు పూర్తి కాగా విడిభాగాలను తరలించిన తర్వాత 21వ గేట్‌ను కట్ చేసి తొలగించనున్నట్లు తెలిసింది. వరద ప్రవాహానికి అడ్డుగా ఉన్న ఇసుకను తొలగిస్తున్నారు.

'బీటీ రోడ్డు పనులు నాణ్యతతో చేపట్టాలి'

ఏటూరునాగారం, జూన్ 14 : మండలంలోని రామన్నగూడెంలో చేపడుతున్న బీటీ రోడ్డు పనులను నాణ్యతతో చేపట్టాలని ఈఈ అజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం సాయంత్రం ఆయన పనులను పరిశీలించారు. బీటీ పనుల్లో నాణ్యత సక్రమంగా లేదని గ్రామస్తులు ఈఈ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో పనులు పూర్తయిన తర్వాత మళ్లీ తనిఖీ చేస్తామని ఈఈ తెలిపారు.

హైలెవల్ బ్రిడ్జి మంజూరు చేయాలని వినతి

వెంకటాపూర్, జూన్ 14 : మండలంలోని పాపయ్యపల్లి బస్టాండ్ నుంచి గ్రామానికి వెళ్లే దారిలో హైలెవల్ బ్రిడ్జి, బీటీ రోడ్డు మంజూరు చేయాలని మంత్రి సీతక్కకు పాపయ్యపల్లి గ్రామస్తులు శుక్రవారం వినతిపత్రం ఇచ్చారు. గ్రామానికి రామప్ప చెరువు బ్యాక్ వాటర్‌తో బస్టాండ్ రోడ్డు నుంచి పల్లె ప్రకృతి వనం వరకు రాకపోకలు నిలిచిపోతున్నాయని పేర్కొన్నారు. లోలెవెల్ బ్రిడ్జి ప్రాంతంలో హైలెవల్ బ్రిడ్జి, బస్టాండ్ నుంచి గ్రామం వరకు బీటీ రోడ్డు మంజూరు చేయాలని మంత్రిని కోరగా సానుకూలంగా స్పందించారని గ్రామస్తులు తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో గాజుల రాజనర్సయ్య, మూడేళ్ల స్వామి, పల్లెర్ల సతీశ్, భూపెల్లి సంపత్, బానోత్ స్వామినాయక్, గాజుల సాంబయ్య, జానపట్ల సంపత్, లావుడ్యా రాకేశ్, లావుడ్యా సురేశ్ ఉన్నారు.

నవాబుపేట ఉపాధి నిధులపై విచారణ

విచారణలో పాల్గొన్న డీఆర్డీవో నరేశ్

చిట్యాల, జూన్ 14 : మండలంలోని నవాబుపేట గ్రామ ఉపాధి హామీ పనుల్లో నిధులు దుర్వినియోగమైనట్టు గత మే 23న కలెక్టర్ భవేశ్ మిశ్రాకు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం డీఆర్డీవో నరేశ్ గ్రామ పంచాయతీలో విచారణ చేపట్టారు. గ్రామస్తుల నుంచి అభియోగాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి పనిచేసిన వారికి డబ్బులు పడడం లేదని, పనిచేయని వారికి డబ్బులు ఎలా పడుతున్నాయని విచారణ అధికారులను గ్రామస్తులు నిలదీశారు. సుమారు రూ.18 లక్షల నిధులు దుర్వినియోగం జరిగినట్లు ఆరోపించారు. ఇందులో భాగస్వాములైన అధికారులపై చర్యలు తీసుకుని, నిధులను రికవరీ చేయాలన్నారు. ఈ సందర్భంగా డీఆర్డీవో మాట్లాడుతూ గ్రామస్తుల ఆరోణలతో ప్రాథమికంగా విచారణ ప్రారంభించినట్లు తెలిపారు. పూర్తి స్థాయి విచారణ అనంతరం నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జయశ్రీ, ఏపీవో అలీంపాషా, పంచాయతీ కార్యదర్శి సుచరిత, ఫిర్యాదుదారులు సాదరాజు, నరేశ్, రాములు, శ్రీను, మనోహర్, భిక్షపతి, రాములు, శ్రీనివాస్, రాయకొమురు పాల్గొన్నారు.

కోర్టు తీర్పుతో భాషోపాధ్యాయుల సంబురాలు

ములుగురూరల్/ భూపాలపల్లి రూరల్, జూన్14 : భాషోపాధ్యాయులకు వ్యతిరేకంగా వేసిన కేసును శుక్రవారం సుప్రీంకోర్టు కొట్టివేయడంతో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ములుగు, భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డీఈవో కార్యాలయాల్లో సంబురాలు చేసుకున్నారు. ఈ మేరకు డీఈవోలు పాణిని, రాంకుమార్ కు మిఠాయి పంపిణీ చేసి సంతోషాన్ని పంచుకున్నారు. ఆర్‌యూపీపీటీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు గడ్డం లక్ష్మయ్య, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో దశాబ్దాలుగా పండితులు చేస్తున్న పోరాటానికి న్యాయం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎలాంటి ఆలస్యం చేయకుండా పండితులకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆదిరెడ్డి, రవి, మమత, శ్రీలక్ష్మి, సునీత, సంధ్యారాణి పాల్గొన్నారు.

'మోరంచ' ముంపునకు గురికాకుండా చూడాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

గణపురం : వరద ముంపు పరిసరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జీఎస్ఆర్, కలెక్టర్ తదితరులు

గణపురం, జూన్ 15: మోరంచవాగు పరిసరాల్లో సాగవుతున్న పంటలు వరద ముంపునకు గురికాకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. శుక్రవారం జెన్కో సీఈ సిద్దయ్య, సింగరేణి అధికారులతో కలిసి దుబ్బపల్లి శివారు మోరంచవాగు పరిసరాల్లో ముంపునకు గురయ్యే పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం జూలైలో వచ్చిన అతి భారీ వర్షాల కారణంగా పంట పొలాలు, మోరంచపల్లి గ్రామం పూర్తిగా మునిగిపోయి, భారీ ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లిందన్నారు. అలాంటి సంఘటనలు పునారావృతం కాకుండా ఉండాలని, జెన్కో, సింగరేణి అధికారులు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి ఏటా ముంపునకు కారణమవుతున్న సమీపంలోని జామాయిల్ తోటను పూర్తిగా తొలగించాలని ఆదేశించారు. మోరంచ వాగులో వెంటనే పూడికతీత పనులు చేపట్టాలన్నారు. అలాగే నీళ్లు వేగంగా వెళ్లేందుకు వాగును వెడల్పు చేయాలని సూచించారు. జెన్కో యాష్ పాండ్ దగ్గర నిర్మించిన కాలువను వెడల్పు చేయాలని, దానికి సంబంధించిన పనులకు వెంటనే నిధుల మంజూరుకు ఉత్తర్వులు ఇస్తామని, వారం రోజుల్లో పనులు ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గండ్ర సత్యనారాయణరెడ్డి, వైస్ చైర్మన్ కావటి రవీందర్, ఎంపీటీసీ పొనగంటి సుధర్మ మలహల్‌రావు, మాజీ సర్పంచ్ కొత్త వెంకన్న, వర్తక సంఘం అధ్యక్షుడు వీరవేణి శ్రీనివాస్‌యాదవ్, ఇరిగేషన్, సింగరేణి అధికారులు, నాయకులు పిన్నింటి మాధవరావు, లక్కం రాములు, తిరపతిరెడ్డి, బాబూరావు, బైరగోని తిరుపతి గౌడ్ పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

కృష్ణకాలనీ : రక్తదానం చేసిన వారు ప్రాణదానం చేసిన వారితో సమానమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొనిజిల్లా కేంద్రంలోని ఐటీ మాస్టర్ ఎడ్యుకేషన్ అకాడమీలో మహా రక్తదాన శిబిరం నిర్వహించగా ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేస్తే మనిషి మరింత ఆరోగ్యంగా ఉంటాడన్నారు. అనంతరం ఎమ్మెల్యే రక్తదాతలు, రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన ఐటీ మాస్టర్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ అకాడమీ చైర్మన్ వేముల శంకర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు అరుణ్‌కుమార్, అక్షయ్, ఆశ పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాల నివారణ చర్యలు తీసుకోవాలి

ములుగురూరల్/కృష్ణకాలనీ, జూన్14 : భూపాలపల్లి సర్కిల్ పరిధిలో విద్యుత్ ప్రమాదాల నివారణకు ఉద్యోగులు నివారణ చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ బీ మల్చూర్‌నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్షేత్రస్థాయిలో పనిచేసే ఉద్యోగులు నివారణ చర్యలను పాటించాలన్నారు. సెక్షన్ ఇన్‌చార్జి ప్రతి రోజు 15 నిమిషాలు పనికి ముందు భద్రతా చర్యలపై చర్చించాలని తెలిపారు. ఉద్యోగులకు శిక్షణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. జీరో విద్యుత్ ప్రమాదాలే ధ్యేయంగా సిబ్బంది పనిచేస్తూ భద్రతా పరమైన చర్యలను తప్పని సరిగా పాటించాలని సూచించారు.

దేవస్థానం భూములను రక్షించాలని రాస్తారోకో

వెంకటాపురం (నూగూరు), జూన్ 14 : ఇష్టపూరి దేవస్థానానికి చెందిన భూములను రక్షించాలని కోరుతూ శుక్రవారం బెస్తగూడెం గ్రామస్తులు మండలకేంద్రంలోని శివాలయం సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సమీపంలోని ఇష్టపూరి వినాయకుడి గుడి సమీపంలో గుడి నిర్వహణ కోసం భూమి ఉంచామన్నారు. ఆ భూమిని ఛత్తీస్‌గఢ్ నుంచి వలస వచ్చిన గిరిజనులు ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దేవస్థానం భూమి లేకపోతే దేవుడి ధూప, దీప నైవేద్యాల ఖర్చులకు ఇబ్బందవుతుందన్నారు. అధికారులు స్పందించి భూమిని దేవాలయానికి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విషయం తెలుసుకున్న ఎస్సై అశోక్ అక్కడికి చేరుకొని ఆందోళనకారులతో మాట్లాడి రాస్తారోకోను విరమింపజేశారు.

ప్రభుత్వ గ్యారెంటీల కోసం ఆపసోపాలు

ఎంపీడీవో ఆఫీస్ చుట్టూ తిరుగుతున్న ప్రజలు

కార్యాలయంలో దరఖాస్తు ఇస్తున్న ప్రజలు

వాజేడు, జూన్ 14: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన గ్యారెంటీల కోసం లబ్ధిదారులు ఎంపీడీవో కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. కొంత మందికి అవగాహన లేక ఇబ్బందులు పడుతున్నారు. కృష్ణాపురం గ్రామానికి చెందిన మాడె కాంతమ్మ శుక్రవారం ఎంపీడీవో కార్యాలయానికి వచ్చింది. గృహజ్యోతి పథకం అమలు కోసం కంప్యూటర్ ఆపరేటర్ దగ్గరకు పథకానికి సంబంధించిన పత్రాలతో ఆన్‌లైన్ చేయాలని కోరింది. సదరు మహిళ మొబైల్ నంబర్‌కు ఆధార్ కార్డు లింక్ ఉండి ఓటీపీ చెప్తేనే ఆన్‌లైన్ అవుతుందని చెప్పడంతో నిరాశతో వెనుదిరిగింది. అలాగే ధర్మవరం గ్రామానికి చెందిన గొడిశాల సంధ్యారాణి ఉచిత గ్యాస్ డబ్బులు పడడం లేదని అడగగా పడుతాయని అధికారులు చెప్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. సంక్షమ పథకాలు మండలంలో పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు అమలు కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.

అభివృద్ధి లక్ష్యంగా పని చేయాలి : ఎంపీపీ

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సమ్మయ్య

కాటారం, జూన్ 14 : అభివృద్ధే లక్ష్యంగా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా ముందుకు సాగాలని ఎంపీపీ పంతకాని సమ్మయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా కొనసాగింది. సభ్యులు పలు శాఖల పనితీరుపై అధికారులను ప్రశ్నించారు. విద్యుత్ సమస్యలపై సకాలంలో స్పందించడం లేదని, మూడో లైన్ బిగించకపోవడంతో వీధి లైట్లు పగలంతా వెలుగుతూనే ఉన్నాయని ఎంపీటీసీలు సభ దృష్టికి తీసుకొచ్చారు. మిషన్ భగీరథ నీరు కూడా సరిగా రావడం లేదని, కొందరు నల్లాలకు మోటర్లు బిగించడంతో మిగతా వారికి సరిపడే నీరు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వర్షాకాలంలో పైపులైన్లు లీకేజీలు లేకుండా, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అటవీ శాఖ పరిధిలో జరిగే కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించడం లేదన్నారు. ఎంపీపీ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ అధికారిక కార్యకమాల్లో ప్రజాప్రతినిధులకు కనీస సమాచారం ఇవ్వడం అధికారుల బాధ్యత అని, ప్రగతి నివేదికలను కంటి తుడుపుగా అందజేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, త్వరలో సభ్యులను హార్టికల్చర్ స్టడీ టూర్‌కు తీసుకవెళ్లడానికి ప్రతిపాదనలు చేశారు. సమావేశంలో ప్రత్యేక అధికారి సంజీవరావు, ఎంపీడీవో అడ్డూరి బాబు, ఎంపీవో ఉపేంద్రయ్య, వైస్ ఎంపీపీ చీర్ల తిరుమల తిరుపతిరెడ్డి, ఎంపీటీసీలు తోట జనార్దన్, రవీందర్‌రావు, బాసాని రవి, జాడి మహేశ్వరి, విజయారెడ్డి, రూపాదేవి, బండం రాజమణి, బక్కమ్మ, మమత పాల్గొన్నారు.

వరదలను సమన్వయంతో ఎదుర్కోవాలి

మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి వసంతరావు

ఏటూరునాగారం, జూన్ 14 : వర్షాకాలంలో వరదలను ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఐటీడీఏ ఏపీవో, మండల ప్రత్యేకాధికారి వసంతరావు కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీల ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, ఎంపీడీవో, ఎస్సై, ఆర్‌డబ్ల్యూఎస్‌తో పాటు మెడికల్ ఆఫీసర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలవ్యాప్తంగా జంపన్నవాగు, గోదావరి, ఇతర వాగులు, చెరువులతో 17 గ్రామాల వరకు ముంపు బారిన పడే అవకాశం ఉందన్నారు. బ్యాక్ వాటర్‌తో ప్రమాదం జరిగే గ్రామాలను గుర్తించి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య సిబ్బంది మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో జడ్పీ కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఎంపీపీ అంతటి విజయ, ఎంపీవో కుమార్, ఐటీడీఏ ఏవో, ఏటూరునాగారం ప్రత్యేకాధికారి దామోదర్‌స్వామి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ వెంకట సతీశ్, ఎస్సై కృష్ణ ప్రసాద్, ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు రాజమొగిలి, సుమలత, ప్రణీత్ కుమార్, రమాదేవి, భిక్షపతి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ కోతలు

ములుగురూరల్, జూన్ 14 : మండలంలోని పత్తిపల్లి, కాసిందేవిపేట సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ సాయికృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 33కేవీ విద్యుత్ లైన్, సబ్‌స్టేషన్లలో మరమ్మతు నిమిత్తం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని ఏఈ కోరారు.

సర్కార్ బడుల్లో డిజిటల్ విద్యాబోధన : డీఈవో

గోవిందరావుపేట : విద్యార్థులకు యూనిఫాం అందజేస్తున్న డీఈవో పాణిని, ఎంపీపీ, అధికారులు

గోవిందరావుపేట, జూన్14 : ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా సర్కార్ బడుల్లో విద్యార్థులకు డిజిటల్ బోధన అందిస్తున్నట్లు ములుగు డీఈవో పాణిని అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాసం, విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు, యూనిఫాం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎంఈవో గొంది దివాకర్ అధ్యక్షత వహించిన కార్యక్రమానికి డీఈవో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, భోజనంతో పాటు డిజిటల్ విద్యాబోధన అందిస్తున్నట్లు చెప్పారు. ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పథకాలన్నీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం రఘురాం, ఎమ్మార్సీ సిబ్బంది విష్ణు పాల్గొన్నారు.

విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం

మంగపేట/ వాజేడు/ ములుగు రూరల్/ ఏటూరునాగారం/ గణపురం : బడిబాట కార్యక్రమంలో భాగంగా ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో శుక్రవారం విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం, యూనిఫాం, పాఠ్య పుస్తకాలు అందజేశారు. మంగపేట మండలకేంద్రంతో పాటు కమలాపురం, లక్ష్మీనర్సాపురం, వాజేడు మండలం నాగారం ఎంపీపీఎస్ పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఎంఈవోలు రాజేశ్‌కుమార్, తేజావత్ వెంకటేశ్వర్లు, ఐఈ కోఆర్డినేటర్ సాంబయ్య, జీసీడీవో రమాదేవి, ఉపాధ్యాయులు ఇర్ప బాలాజీ, స్వరూప్‌సింగ్ పాల్గొన్నారు. ములుగు మండలం మదనపల్లి, బరిగలానిపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎంఈవో శ్రీనివాసులు, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు పోరిక విజయ్‌రాంనాయక్, మాజీ సర్పంచ్ రామ్‌నాయక్, ఉపాధ్యాయులు శివరాం, వెంకటస్వామి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు. ఏటూరునాగారం పక్కాపురం ప్రాథమిక పాఠశాలలో రామన్నగూడెం కాంప్లెక్స్ హెచ్ఎం మల్లయ్య పాల్గొని ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపించాలని గ్రామస్తులను కోరారు. హెచ్ఎం సర్వర్ అహ్మద్, ఉపాధ్యాయులు సబిహా, అంగన్‌వాడీ టీచర్ లలితా కుమారి పాల్గొన్నారు. గణపురం మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం దూలం కుమారస్వామి అధ్యక్షతన బడిబాట నిర్వహించగా ముఖ్య అతిథులుగా వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్, జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం దేసు సతీశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పండితులు శ్రీమాన్ వేణుగోపాలచార్యుల వేద ఆశీర్వచనాలతో విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించి, పలకలు, నోట్ బుక్స్ అందజేశారు. ఉపాధ్యాయులు కందుకూరి నరసింహమూర్తి, రాచకొండ భాస్కర్, దాసరి చంద్రమౌళి, మడిపోజు శ్రీదేవి, పరికి కోమల, అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్ దూడపాక రజిత పాల్గొన్నారు.

ములుగు దవాఖానలో రక్తదాన శిబిరం

రక్తదానం చేస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్య

ములుగురూరల్, జూన్ 14: ప్రపంచ రక్తదాత దినోత్సవం సందర్భంగా బ్లడ్ బ్యాంక్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రవీందర్‌నాయక్ ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ దవాఖానలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య శిబిరాన్ని ప్రారంభించి రక్తదానం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆదేశాల మేరకు శిబిరం నిర్వహించగా 13 మంది రక్తదానం చేసినట్లు తెలిపారు. కానిస్టేబుల్ రాజ్‌కుమార్ ఇప్పటి వరకు 19 సార్లు రక్తదానం చేయగా అతడికికి సర్టిఫికెట్ అందజేశారు. కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌లాల్, వైద్యులు ప్రవీణ్‌రెడ్డి, సుజిత్, సునీత, ల్యాబ్ టెక్నీషియన్ సతీశ్, నర్సు జయప్రద పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

ఏటూరునాగారం, జూన్ 14 : సీజనల్ వ్యాధులపై ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని జడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఎంపీపీ అంతటి విజయ, పంచాయతీ ప్రత్యేకాధికారి దామోదర్‌స్వామి కోరారు. శుక్రవారం సీజనల్ వ్యాధులు, జ్వరాలు ఇతర అంశాలపై ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు. గ్రామస్తులు ఖలీల్, చిటమట రఘు, గంపల శివకుమార్ మాట్లాడుతూ గోదావరిలో ఇసుక తీస్తున్నారని, దీంతో కరకట్టకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందన్నారు. ఇసుకకు అనుమతి ఇవ్వకుండా సభ తీర్మానం చేయాలని కోరారు.

ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలి

మంగపేట : పరీక్షిస్తున్న డాక్టర్ వైశాలి

మంగపేట/వాజేడు, జూన్ 14 : 19 ఏళ్ల లోపు వారికి విధిగా ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని మంగపేట, చుంచుపల్లి పీహెచ్‌సీల వైద్యులు వైశాలి, యమున అన్నారు. పీహెచ్‌సీ పరిధి గ్రామాల్లో శుక్రవారం ర్యాలీలు, సమావేశాలు ఏర్పాటు చేసి నులిపురుగుల నివారణపై స్థానికులకు అవగాహన కల్పించారు. చెరుపల్లి ఎస్టీ కాలనీలో వైద్యశిబిరం ఏర్పాటు చేసి 64 మందికి మందులు పంపిణీ చేశారు. శిబిరంలో హెచ్ఈవో అబ్బాస్, ఏఎన్ఎం మమత పాల్గొన్నారు. అలాగే, నులిపురుగుల నిర్మూలనపై వాజేడు పీహెచ్‌సీ వద్ద వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారులు నులిపురుగుల నిర్మూలన కోసం చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.

లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

కృష్ణకాలనీ, మే 14 : భూపాలపల్లి మున్సిపల్ పరిధి 11వ వార్డు భాస్కర్‌గడ్డలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు తక్షణమే అందించాలని జై మహభారత్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే సాగర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వం అక్టోబర్‌లో లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పటి వరకూ పట్టాలు ఇవ్వకపోవడం సరికాదన్నారు. మూడు రోజులుగా లబ్ధిదారులు నిరసన తెలుపుతుండగా వారికి ఆయన శుక్రవారం మద్దతు పలికారు. కలెక్టర్, ఎమ్మెల్యే స్పందించి వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే కలెక్టరేట్, ఎమ్మెల్యే కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో లబ్ధిదారులు పద్మ, కుమార్, రాజు, సంపత్, శారద, సతీశ్, శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్ పాల్గొన్నారు

డబుల్ బెడ్‌రూమ్‌లను పరిశీలించిన కమిషనర్

మున్సిపల్ కమిషనర్ టీ రాజేశ్వర్ స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారి సునీల్‌కుమార్‌తో కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. ఇండ్లలో జరిగిన డ్యామేజ్‌ని పరిశీలించి, వాటిని పునరుద్ధరిస్తామని తెలిపారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడుతూ ధర్నా విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

VEHICLES FOR SALE
★AP36TB4574 Mekala Latha TATA SUPER ACE Mint 2013, TS07UC5388 Asif Shareef Syed TATA ACE 2016, TS03UA7502 Vinay Kumar Devunuri TATA ACE 2015, Acution Date: 15-06-2024, Venue: Shriram Automall India Ltd., Punnel Cross Road Bollikunta, Warangal, Cont: Shriram Finance Limited, H.No. 15-1-237, 2nd Floor, Opp. L.B. Collge, Mulugu Road, Cell: 9849981545, 9966196881.
NTW-00

కావలెను
jobs Apply Now!
★HIV Prevention Programలో పని చేయుటకు అనుభవం గల Female GNM & ORWలు కావలెను. Send your Resume on or before 15/6/2024, rdmm.wgl@gmail.com, Cont: 9849688581, 9959711470.
NTW-323319

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

ములుగురూరల్, జూన్14 : నిరుద్యోగుల కోసం ఈ నెల 19న జరిగే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంచర్ల గ్రామంలోని ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే ఈ జాబ్ మేళాలో 58 ప్రైవేట్ కంపెనీలు పాల్గొంటున్నాయని, 7వ తరగతి నుంచి డిగ్రీ, వృత్తి విద్యాకోర్సులు పాస్ అయిన నిరుద్యోగులు అర్హతను బట్టి ఇంటర్వ్యూ నిర్వహించి ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు.

క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

ములుగురూరల్, జూన్ 14 : రాష్ట్ర క్రీడా పాఠశాలలో 4వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా యువజన సర్వీసుల అధికారి తుల రవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడల డైరెక్టర్ ఆదేశాల మేరకు హకీంపేట, ఆదిలాబాద్, కరీంనగర్ పాఠశాలలో ప్రవేశాలకు మూడు విడుతలుగా పోటీలు నిర్వహిస్తారన్నారు. మండల స్థాయిలో బాలబాలికలకు ఎంఈవోల ఆధ్వర్యంలో ఈ నెల 21 నుంచి 25వ తేదీ వరకు, మండల స్థాయిలో ఎంపికైన వారికి 27 నుండి 30వ తేదీ వరకు ములుగులో పోటీలు ఉంటాయన్నారు. గెలుపొందిన విద్యార్థులకు క్రీడ పాఠశాలల్లో ప్రవేశాలు కల్పిస్తామన్నారు. వివరాలకు 98490 11113 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

వీసీలో పాల్గొన్న అధికారులు

వీసీలో పాల్గొన్న ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్, అధికారులు

ములుగురూరల్/ కృష్ణకాలనీ, జూన్ 14 : ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సీసీఎల్ఏ కమిషనర్ నవీన్‌మిట్టల్ శుక్రవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా ములుగు, భూపాలపల్లి కలెక్టర్లు ఇలా త్రిపాఠి, భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. జిల్లాల్లో ఉన్న భూముల మార్కెట్ విలువ సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను పరిష్కరించేలా చూడాలన్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటుకు అనువైన భవనం లేదా భూమి కేటాయించి ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. కలెక్టర్లు మాట్లాడుతూ ధరణి పెండింగ్ దరఖాస్తులను ప్రత్యేక కార్యాచరణతో పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. వీసీలో అదనపు కలెక్టర్లు మహేందర్‌జీ, వెంకటేశ్వర్లు, భూపాలపల్లి ఆర్డీవో మంగీలాల్, తహసీల్దార్లు పాల్గొన్నారు.

శిశు సంక్షేమ శాఖ ఉద్యోగులతో సమీక్ష

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీజ

ములుగురూరల్, జూన్ 14 : ములుగు జిల్లాలో పనిచేస్తున్న స్త్రీశిశు సంక్షేమ శాఖ ఉద్యోగులతో అదనపు కలెక్టర్ శ్రీజ శుక్రవారం కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేవతో కూడిన ఉద్యోగం చేయడం సంక్షేమ శాఖ ఉద్యోగులకే దక్కుతుందని అన్నారు. సమన్వయంతో పనిచేసి ప్రజలు నిర్దేశించిన కార్యక్రమాలను జాబ్ చాట్ ప్రకారం పూర్తి చేయాలన్నారు. డీడబ్ల్యూవో స్వర్ణలత లెలినా, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ వసుధ, డీసీపీవో ఓంకార్, సీడబ్ల్యూసీ సభ్యులు మధు, షాహేదాబేగం, సీడీపీవోలు హేమలత, మల్లీశ్వరి, స్వాతి, శిరీష పాల్గొన్నారు.

రామప్ప చెరువులో మునిగి వ్యక్తి మృతి

వెంకటాపూర్, జూన్ 14 : రామప్ప చెరువులో మునిగి ఓ వ్యక్తి శుక్రవారం మృతిచెందాడు. ఎస్సై కథనం ప్రకారం.. చేపల వేటకోసం చెరువులోకి వెళ్లిన మత్స్యకారులకు బోటింగ్ పాయింట్ వద్ద మృతదేహం కనిపించింది. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై సిబ్బందితో అక్కడకు వెళ్లి మృతదేహాన్ని బయటికి తీశారు. టూవీలర్‌పై ఉన్న షోరూం స్టిక్కర్ ద్వారా మంచిర్యాల జిల్లా పోలీసులకు సమాచారం ఇవ్వగా మృతుడు మంచిర్యాల జిల్లా చెన్నూరు చందన్(40)గా తెలిసింది. అతడు 11 రోజుల క్రితం ఇంటి నుంచి బయటికి వచ్చాడు. గురువారం ఉదయం టూవీలర్‌పై రామప్పకు వచ్చి చెరువులోకి దిగి మృతి చెంది ఉంటాడని, పూర్తి వివరాలు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు వెల్లడిస్తామని ఎస్సై తెలిపారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని ఉద్యోగి..

రేగొండ, జూన్ 14 : ఆర్టీసీ బస్సు ఢీకొని సింగరేణి ఉద్యోగి పులి రవి (63) అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం ముచింపుల గ్రామానికి చెందిన రవి పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై గోదావరిఖనికి వెళ్లి తిరిగి వస్తుండగా రంగయ్యపల్లె మూలమలుపు వద్ద పరకాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వేబ్రిడ్జిలపై అధికారుల దాడులు

మహదేవపూర్ (కాళేశ్వరం) జూన్ 14 : మండలంలో పలు వేబ్రిడ్జిలపై జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారులు దాడులు నిర్వహించారు. పలువురు నిర్వాహకులు నిబంధనలు ఉల్లంఘించి మోసాలకు పాల్పడుతున్నారనే సమాచారం మేరకు అధికారి శ్రీలత ఆధ్వర్యంలో శుక్రవారం పల్గుల, కుట్లం, గంగాపూర, అన్నారం ఇసుక క్వారీల వద్ద ఆకస్మికంగా తనిఖీలు చేశారు. కాంటాల కొలతల్లో తేడాలు ఉన్నట్లు గుర్తించి, ఐదు కాంటా నిర్వాహకులపై కేసు నమోదు చేశారు.

నాగారంలో గ్రామసభ

వాజేడు, జూన్ 14 : వర్షాకాలం నేపథ్యంలో మండలంలోని నాగారంలో చేపట్టాల్సిన పనులపై శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి చాట్ల ప్రభాకర్ వరద ముంపునకు గురయ్యే ఇండ్లను ముందుగా గుర్తించి పునరవాస ఏర్పాట్లు, చేపట్టాల్సిన పారిశుధ్య పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీకాంత్ నాయుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభం

కృష్ణ కాలనీ, మే 14 : సీపీఎం భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పార్టీ జిల్లా కార్యాలయంలో రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జిల్లా నాయకుడు వెలిశెట్టి రాజయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండీ అబ్బాస్ హాజరై మాట్లాడుతూ పేదల పక్షాన పోరాటం చేసేది సీపీఎం మాత్రమేనన్నారు. జిల్లా కార్యదర్శి బందు సాయిలు, గుర్రం దేవేందర్ పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర వంతెన వద్ద తనిఖీలు

తనిఖీ చేస్తున్న ఎస్సై భవానీ సేన్

మహదేవపూర్ (కాళేశ్వరం), జూన్ 14 : ములుగు జిల్లాలో మావోయిస్టుల దుశ్చర్య నేపథ్యంలో భూపాలపల్లి జిల్లాలోని గోదావరి పరివాహక పోలీసులు అలెర్ట్ అయ్యారు. శుక్రవారం కాళేశ్వరం వంతెన వద్ద ఎస్సై భవానీ సేన్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. అనుమానితులను విచారించి, వదిలేశారు. 'సమాచారం మాకు–బహుమతి మీకు' అనే మావోయిస్టు ఫొటోలతో కూడిన కరపత్రాలను ప్రయాణికులకు చూపిస్తూ అవగాహన కల్పించారు. మావోయిస్టుల సమాచారం తెలియజేస్తే వారి పేర్లు గోప్యంగా ఉంటాయని, నగదు బహుమతి అందజేస్తామని ఎస్సై తెలిపారు.